::: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... ::: (22.09.2020)

పల్లవి : ఇట్టి ముద్దులాడి బాలు డేడవాడు వాని
పట్టితెచ్చి పొట్టనిండ పాలువోయరె ॥ఇట్టి॥

చరణం : గామిడై పారితెంచి కాగెడి వెన్నలలోన
చేమపూవు కడియాల చేయిపెట్టి
చీమ కుట్టెనని తన చెక్కిట కన్నీరు జార
వేమరువాపోవు వాని వెడ్డు వెట్టరే ॥ఇట్టి॥

చరణం : ముచ్చువలెవచ్చి తన ముంగమురువులచేయి
తచ్చెడి పెరుగులోన తగబెట్టి
నొచ్చెనని చేయితీసి నోరనెల్లజొల్లుగార
వొచ్చెలి వాపోవువాని నూరడించరే ॥ఇట్టి॥

చరణం : ఎప్పుడు వచ్చెనో మాయిల్లుచొచ్చి పెట్టెలోని
చెప్పరాని వుంగరాల చేయిపెట్టి
అప్పుడైన వేంకటాద్రి అసవాలకుడు గాన
తప్పకుండ పెట్టె వాని తలకెత్తరే ॥ఇట్టి॥

- - -